بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 17.05.2024 (Telugu)**

# సరియ్యా రజీ ఆధారంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర ప్రస్తావన, గౌరవనీయ అనుచరుల అభిమాన, విశ్వసనీయత, త్యాగాల విశ్వాసభరిత ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 17.05.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ ـ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ الرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ ۙ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించారు.

సరియ్యా (యుద్ధం) రజీ ప్రస్తావన జరుగుతుండెను. హదీసులు, చరిత్ర పుటల్లో వివరించబడిన దీని మరిన్ని వివరాలు ఇట్లు గలవు. సహీ బుఖారీలో రజీ సంఘటన గురించి ఇట్లు వ్రాయబడెను. పరిస్థితులను తెలుసుకొనుటకు పది మందిని సరియ్యా రూపంలో దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పంపారు. వారిపై హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారి (రజి)ను నాయకునిగా నియమించిరి. ఈ ముస్లింలు వ్యతిరేక తెగ బనూ లిహ్‌యాన్ రెండు వందల విల్లుకారులకు తారసపడిరి. వారిని చూసిన ముస్లింలు ఒక చిన్న పర్వతంపై ఆశయం పొందిరి. వారికి ఆశ్రయమిస్తామని, హత్య చేయమని వ్యతిరేకులు వారికి నమ్మకం కలిగించిరి. సరియ్యా అధ్యక్షుడు హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ అన్సారి (రజి) ఇట్లనిరి. నేను ఒక అవిశ్వాసి ఆశ్రయం పొందను. అనంతరం వారందరు ఇట్లు దుఆ చేసిరి. ఓ దేవుడా! మా పరిస్థితులను తమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపుము. అవిశ్వాసులు వారిపై బాణాలు విసరగా హజ్రత్ ఆసిమ్ (రజి)తో పాటు మొత్తం ఏడుగురు అనుచరులు (రజి) అమరులైరి.

వారి ఆశ్రయమిచ్చు వాగ్దానంతో ముగ్గురు అనుచరులు క్రిందికి దిగిరి. వ్యతిరేకులు ఆ ముగ్గురిని పట్టుకొని తాళ్ళతో బంధించిరి. ఆ ముగ్గరిలోని ఒక అనుచరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ (రజి) ఇట్లనిరి. మీ వాగ్దనంలో భాగంగా ఇది మొదటి వాగ్దానభంగం. కావున అల్లాహ్ ప్రమాణంగా! నేను మీతో కలిసి వెళ్లను. బదులుగా మొదట అవిశ్వాసులు వారిని రావాలని ఇబ్బంది పెట్టిరి. కాని వారు ఒప్పుకోకపోవడంతో వారిని అక్కడే హత్య చేసిరి. మరో ఇద్దరు అనుచరులు హజ్రత్ ఖుబైబ్ (రజి) మరియు హజ్రత్ జైద్ బిన్ దస్న (రజి) మిగిలిరి. అవిశ్వాసులు వారిని తీసుకెళ్లి మక్కాలో విక్రయించిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బనూ హారిస్ బిన్ ఆమిర్ బిన్ నౌఫిల్ బిన్ అబ్దె మునాఫ్ కొనుగోలు చేసెను. బుఖారి కథనం ప్రకారం పది మంది అనుచరుల బృందం పరిస్థితుల వార్తలు తెలుసుకొనుటకు పంపబడెను. ఎవరికి కనపడకుండా రహస్యంగా వెళ్తుండిరి. కాని ఒక మహిళ యస్రబ్ ఖర్జూరాల గింజలను గుర్తించి అల్లరి చేసెను. తద్వారా శత్రువు వారిపై దాడి చేసెను. కాని అధిక చరిత్రకారులు వివరించిన

ప్రకారం ఈ బృందం చుట్టు ప్రక్కల పరిస్థితులను పరిశీలించుటకు సిద్దమగుతున్న సంబంధర్భంలోనే వచ్చిన (అవిశ్వాసుల) బృందంతో కలిపి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అనుచరుల బృందంను పంపంచిరి.

దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ రజియల్లాహు తఆలా అన్హు మరియు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) కూడ వివిధ చరిత్ర పుస్తకాల ఆధారంగా విశ్లేషించిన విషయమేమనగా వీరు రహస్యంగా ప్రయాణం చేస్తున్న ప్రస్తావన గల బుఖారి లేదా ఇతర చరిత్ర పుస్తకాల రచయితలు పొరపాటుకు గురైనారని తెలుస్తుంది. ఎందుకనగా ఇప్పుడు ఈ బృంద సభ్యులు రహస్యంగా వెల్లవలసిన అవసరం లేకుండెను. ఎందుకనగా ఇప్పుడు వీరు అజల్, ఖార తెగస్తులతో కలిసి వెళ్తుండిరి. బహుశా వీరు అస్ఫాన్ మరియు మక్కా మధ్యకు చేరుకున్నప్పుడు వీరిని ఒక కుట్రతో తీసుకెళ్లుతన్న అజల్, ఖార తెగస్తులు ఇక్కడికి చేరుకున్న తర్వాత వాగ్దానభంగానికి పాల్పడుతు ముందుగానే రచించుకున్న కుట్ర మేరకు బనూ లిహ్యాన్‌కు సమాచారం అందించి ఉండవచ్చును. తద్వారా వారు రెండు వందల విల్లుకారులతో అక్కడికి చేరుకోవచ్చును. అసలు వాస్తవాలు అల్లాహ్‌కే తెలుసు.

హజ్రత్ ఆసిమ్ (రజి) వీరత్వంతో యుద్ధం చేసి అమరులైన వివరాలు కూడ గలవు. వారు (రజి) మొదట బాణాలతో శత్రువులను ఎదురించారు. బర్ఛీ కూడ విరిగిన తర్వాత ఖడ్గం మాత్రమే మిగిలి ఉండెను. కావున ఖడ్గంతో శత్రువులతో పోరాడారు. ఇక తాను అమరుడనైతానని నమ్మకం కలిగిన తర్వాత వారికి తాను నగ్నంగా మారకూడదనే చింత కలిగెను. ఎందుకనగా అవిశ్వాసులు అమరులుగా హత్య చేసిన తర్వాత వారి శవాలను తొక్కుతు నగ్నంగా మారుస్తుండిరి. వారు (రజి) అల్లాహ్‌తో ఇట్లు దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నేను ఈ రోజు ఆరంభంలో నీ ధర్మాన్ని రక్షించాను. కావున నేటి రెండవ భాగంలో నువ్వు నా శరీరం నగ్నంగా కాకుండా రక్షింపుము. అనంతరం వారు (రజి) అమరులైరి.

ఈ సంఘటనను తెలుపుతు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు (రజి) ఇట్లు ప్రస్తావించారు. హిజ్రి 4వ సం॥ సఫర్ నెలలో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన పది మంది అనుచరులతో ఒక బృందం సిద్ధం చేసిరి. వారిపై ఆసిమ్ బిన్ సాబిత్ (రజి)ను అధ్యక్షునికిగా నియమించిరి. మక్కా సమీపానికి రహస్యంగా వెళ్లి ఖురైష్ కదలికలను తెలుసుకోవాలని, అనంతరం తనకు సమాచారం అందించాలని ఆదేశించిరి.

హజ్రత్ ఆసిమ్ (రజి) ఒక గొప్ప నాయకుడైన అన్యారాధకున్ని హత్య చేసిరి. కావున అమరులైన వ్యక్తులలో ఆసిమ్ బిన్ సాబిత్ (రజి) కూడ ఉన్నారని మక్కా ఖురైష్ ప్రజలకు తెలియగా హజ్రత్ ఆసిమ్ (రజి) తల లేదా శరీరంలోని ఏదో ఒక అవయవంను తీసుకొని రావాలని కొందరు వ్యక్తులను పంపిరి. హజ్రత్ ఆసిమ్ (రజి) ఏ నాయకున్ని హత్య చేశారో ఆమె తల్లి ఇట్లు ప్రతిజ్ఞ చేసెను. నా కుమారుని హంతకుని తల చిప్పలో మద్యం పోసుకొని త్రాగుతాను. కాని దైవికంగా అప్పుడు ఇట్లు జరిగెను. వారు హజ్రత్ ఆసిమ్ (రజి) శవం దగ్గరకు చేరుకోగానే వారి శవంపై ఈగలు, తేణె టీగలు గుంపుగా ఉన్నట్లు వారు చూసిరి. ఆయా ఈగలను, తేణె టీగలను వెళ్లగొట్టుటకు ప్రయత్నించిరి. కాని అవి వెళ్లలేదు. తుదకు వారు విఫలమై వెళ్లిపోయారు. అనంతరం త్వరలోనే ఒక భారీ వర్షం పడడంతో ఆసిమ్ శవం

అక్కడి నుండి ఎక్కడికో కొట్టుకుపోయెను.

హజ్రత్ ఆసిమ్ (రజి) ఇస్లాంలో చేరినప్పుడు ఇకముందు అన్ని రకాల అన్యారాధ ఆచారాలకు దూరంగా ఉంటానని, ఎన్నడు ఒక అవిశ్వాసున్ని ముట్టుకోనని కూడ ప్రమాణం చేసిరి. హజ్రత్ ఉమర్ ఫారూఖ్ (రజి)కు హజ్రత్ ఆసిమ్ (రజి) అమరుడైన విషయం మరియు ఈ వివరాలు తెలియగా వారిట్లనిరి. అల్లాహ్ తఆలా తన దాసుని మాటను ఎలా నిలబెట్టుకుంటాడు. ఏ ఒక్క అవిశ్వాసున్ని ముట్టుకోనని హజ్రత్ ఆసిమ్ (రజి) ప్రమాణం చేసిరి. మరణించిన తర్వాత కూడ అల్లాహ్ తఆలా ఎంతగా వారి మాటను పూర్తి చేసెననగా అవిశ్వాసులు వారి శవాన్ని ముట్టుకోలేక పోయారు.

మిగతా అనుచరులు ఎంతో వీరోచితంగా పోరాడుతు అమరులైరి. చివరికి ముగ్గురు అనుచరులు మిగిలి పోయిరి. వారిలో హజ్రత్ ఖుబైబ్ (రజి), హజ్రత్ జైద్ బిన్ దస్న (రజి), హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ (రజి) ఉండిరి. వారిని ఏమి చేయమని శత్రువులు మొదటగా వాగ్దానం చేసిరి. అనుచరులు తమను తాము వారికి అప్పగించినప్పుడు అవిశ్వాసులు వాగ్దాన భంగం చేసిరి. అబ్దుల్లాహ్ బిన్ తారిఖ్ (రజి)ను హత్య చేసిన తర్వాత డబ్బుల ఆశతో ఖుబైబ్ (రజి) మరియు దస్న కుమారుణ్ణి మక్కాలో విక్రయించిరి. ఖుబైబ్ (రజి)ను హారిస్ బిన్ ఆమిర్ బిన్ నౌఫిల్ కుమారులు కొనుగోలు చేసిరి. బదర్ యుద్ధంలో హారిస్‌ను ఖుబైబ్ (రజి) హత్య చేసిరి. ఇలాగే సఫ్వాన్ బిన్ ఉమయ్యను జైద్ బిన్ దస్న (రజి) హత్య చేసిరి.

హజ్రత్ జైద్ బిన్ దస్న (రజి)ను హత్య చేయుటకు తీసుకొచ్చినప్పుడు వారితో అబూసుఫ్యాన్ బిన్ హరిబ్ ఇట్లడిగెను. ఓ జైద్ ! నేను అల్లాహ్ ప్రమాణంగా నీతో అడుగుతున్నాను. నీ బదులు మా దగ్గర ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఉండినచో మేము నీ బదులు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)ను హత్య చేసినచో నువ్వు నీ కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండడంను నువ్వు ఇష్టపడవా! హజ్రత్ జైద్ ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణంగా! ఇప్పుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఏ ఇంట్లో ఉన్నారో అక్కడ వారికి ఒక ముళ్లు కూడ కుచ్చుకొనుట, నేను నా కుటుంబ సభ్యులతో ఉండగా వారికి ఇబ్బంది కలుగుట నాకిష్టం లేదు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)తో అతని అనుచరులు ఎంతగా ప్రేమిస్తారో అంత ఎక్కువ ప్రజల్లో మరొకరిని ప్రేమించినట్లు ఎవరిని నేను చూడలేదు. అనంతరం హజ్రత్ జైద్ (రజి) హత్యకు గురై అమరులైరి.

ఇబ్నె అకూ ఇట్లు ప్రస్తావించిరి. ఖుబైబ్ (రజి) మరియు జైద్ (రజి) ఇరువురు ఒకే రోజు అమరులైరి. ఏ రోజున వీరిద్దరు హత్యకు గురై అమరులైరో అదే రోజు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనుచండగా అనుచరులు వినిరి. అలైకుమస్సలాం. అనగా మీరిద్దరికి సలాం.

హజ్రత్ ఖుబైబ్ (రజి)తో హారిస్ కుమారులు చాలా కఠినంగా వ్యవహరించిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి) వారితో ఇట్లనిరి. గౌరవనీయమైన ఏ జాతి కూడ ఎన్నడు తమ ఖైదీతో ఇలా వ్యవహరించదు. వారి ఈ మాట వలన అవిశ్వాసులు ప్రభావితులైనారు. తర్వాత వారితో మంచిగా వ్యవహరించారు. హజ్రత్ ఖుబైబ్ (రజి) ఖైదీగా ఉండగానే ఒక రోజు ఒక చిన్న బాలుడు వారి వద్దకు వచ్చెను. అప్పుడు ఖుబైబ్ (రజి) చేతిలో చిన్న కత్తి ఉండెను. వారు (రజి) ఆ బాలున్ని దగ్గరకు తీసుకొనిరి. ఈ దృశ్యాన్ని

చూసి ఖుబైబ్ (రజి) బాలునికి నష్టం కలిగించవచ్చునని ఆ బాలుని తల్లి భయపడెను. ఆ స్త్రీ ముఖంలో భయాన్ని చూసి హజ్రత్ ఖుబైబ్ (రజి) ఇట్లనిరి. నేను ఈ బాలునికి నష్టం కలిగిస్తానని నువ్వు భయపడుతున్నావా? నేను అలా వ్యవహరించను.

ఖుబైబ్ (రజి) కంటే గొప్ప ఖైదీని నేనెన్నడు చూడలేదని ఆ మహిళ చెప్పేది. ఒక రోజు నేను వారిని చూడగా వారి చేతిలో ద్రాక్ష పండ్ల గుచ్ఛ ఉండును. వారు వాటిని సేవిస్తుండిరి. వారు గొలుసులతో బంధించబడి ఉండిరి. కాని ఆ రోజులలో మక్కాలో ద్రాక్ష పండ్లు లేకుండెను. ఈ ఆహారం ఖుబైబ్ (రజి)కు అల్లాహ్ తఆలా ద్వారా ప్రసాదించబడెను.

వారిని హత్య చేయుటకు ఖురైష్‌లు వారిని పవిత్ర ప్రాంతం నుండి బయటికి తీసుకెళ్లినప్పుడు రెండు రకాతులు నమాజ్ చదవాలని అనుమతి కోరిరి. అవిశ్వాసులు వారికి అనుమతి ఇచ్చిరి. ఖుబైబ్ (రజి) నమాజ్ చదివిన తర్వాత ఇట్లనిరి. భయానికి గురై నేను నమాజ్‌ను పొడిగిస్తున్నానని మీరు అంటారనే ఆలోచనతో నేను సంక్షిప్తంగా నమాజ్ చదివినాను. అనంతరం వారు తమ అల్లాహ్‌తో దుఆ చేస్తూ ఇట్లు యాచించిరి. ఓ అల్లాహ్! వీరిని అనగా శత్రువులను ఒక్కొక్కరిగా హతమార్చుము. హజ్రత్ ఖుబైబ్ (రజి) ఈ పద్యంను కూడ చదివిరి. ముస్లిం అయిన స్థితిలో నేను హత్యకు గురవుతున్నప్పుడు నా తల తెగి ఎటు వైపు పడుతుందో నేను లెక్క చేయను. నేను అల్లాహ్ ఉనికి కొరకు క్రింద పడుతున్నాను. ముక్కలు ముక్కలు చేసిన తర్వాత కూడ దాని అవయవాలలో శుభం కలిగించు శక్తి అల్లాహ్‌కు గలదు. అనంతరం అవిశ్వాసులు వారిని ఎంతో క్రూరంగా హత్య చేయగా వారు అమరులైనారు.

హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. వీరు మరణంతో భయపడేవారు కాదు, వారి త్యాగాలు ఇవి. ఇస్లాం కొరకు ఆయా అనుచరులు (రజి) అనుక్షణం ప్రాణ త్యాగం చేయుటకు సిద్ధంగా ఉండేవారు.

ఈ సరియ్యా గురించి ఇంకా మరికొన్ని వివరాలు తర్వాత తెలుపబడును. ఇన్‌షాఅల్లాహ్.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ۔ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ
اَعْمَالِنَا۔ مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ۔ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ
وَرَسُوْلُہٗ۔ عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ! اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ
وَالْبَغْیِ۔ یَعِظُکُمْ لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ۔ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*